# ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాగన సదస్సు

**మహబూబాబాద్, జిల్లా మే.07**

మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి, మహబూబాబాద్ జిల్లా ఆద్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారి అధ్యక్షత జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుకు సంబంధించి లబ్ది దారుల ఎంపిక మరియు గ్రౌన్డింగ్ ప్రక్రియ లో భాగంగా జిల్లా మరియు మండల కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంపై జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు మరియు బ్యాంకర్లకు అవగాహన కల్పించారు. ఈ పథకం కింద రూ.1.00 లక్ష విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు 90.శాతం సబ్సిడీతో అందించబడతాయని తెలిపారు. అలాగే రూ. 2.40 లక్షల విలువ గల పాడి గేదెలు, రూ.3 లక్షల విలువ గల గూడ్స్ ప్యాసింజర్ త్రిచక్ర వాహనాలు 70 శాతం సబ్సిడీతో, రూ.3 నుండి 7 లక్షల విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ సెట్ యూనిట్లు 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాల ద్వారా యువతకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండల కమిటి ఆద్వర్యంలో యూనిట్లకు అర్హులైన ఎస్సీ అభ్యర్థులను గుర్తించి త్వరితగతిన షెడ్యూల్ ప్రకారం గ్రౌన్డింగ్ చేయాలని సూచించారు. బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాదాన్యత క్రమంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీనివాసరావు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, పశువైద్య శాఖ అధికారి కిరణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు.మునిసిపల్ కమీషనర్స్, సంబంధిత బ్యాంకు మేనేజర్స్, లైన్ డిపార్టుమెంటు అధికారులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయురాలు మమత మనుమరాలి బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపిపి,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో 13వ వార్డు సభ్యురాలు పిట్టల శ్యామల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**సిరిపురం మధుకర్ మే 7, 2026:**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, పనులు మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షమా.. నిన్ను నీవు చదువుకో!

నడుస్తున్న చరిత్రలో ఎన్నికల ప్రకరణం ఒకటి ముగిసింది. భారత ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక పరీక్షా ఘట్టం ప్రారంభమయింది. అవును, ప్రతిపక్షం ఆత్మశోధన చేసుకోవల్సిన సమయమిది. కఠోర సత్యాలను ఎదుర్కోవల్సిన సందర్భమిది. ప్రశ్నలు, నిస్సంశయంగా కఠిన ప్రశ్నలు, మనస్తాపం కలిగించే ప్రశ్నలు వేసుకోవల్సిన అగత్యమిది.రెండు సంవత్సరాల క్రితం లోక్‌సభ ఎన్నికలలో ప్రజల తీర్పు ఆశ్చర్యకరంగా ప్రతిపక్షానికి ఒక అవకాశాన్ని సమకూర్చింది. అయితే తదాది ఆ అవకాశం అంతకంతకూ కృశించిపోతోంది. ఇప్పుడు పూర్తిగా లేకుండా పోయింది. జాతీయ ఆధిపత్యం, సంపూర్ణ అధికారం అనే తన దీర్ఘకాలిక లక్ష్యసాధనలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రముఖ మైలురాయిని దాటింది.

# మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఇవాళ ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ఫ్ సీపీఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీల కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణం అవుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గమైన చర్య: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆఫీసు ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కళ్ల ముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీ టీమ్‌గా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఇలాంటి చర్యలకు ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతో శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు.

భాజపా శ్రేణుల దాడిని మాజీ మంత్రి హరీశ్‌రావు(ఋతీఅంష్ట్ర ఝశీ) ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆక్షేపించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు.

# వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో భూకబ్జా యత్నం.. తెదేపా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

తమపై దాడి చేశారని కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మొరపెట్టుకున్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని.. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలతో పాటు పలువురు పింఛన్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. ఉద్యోగాల కోసం పలువురు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు అందించాలని మరికొంత మంది అభ్యర్థనలు అందించారు.

# తమిళనాట అదే సందిగ్ధత..

మొదటిపేజీ తరువాయి

తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రెస్‌నోట్ విడుదల చేసింది. "ఇవాళ గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు" అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ (ఎఱయిఖఎ) ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో నిన్న గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు (మెజార్టీ మార్క్) సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

**విజయ్‌కు అనుమతి ఇవ్వాలి..**

ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే (ఎఱఎబ్ష్మశ్రీఖఐ జష్ట్రఱతీబ్ష్మఱష్మశ్రీ ఖష్ఎష్ట్రఱ) గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తంచేసింది.


**సీఎం కాన్వాయ్ వద్దు: విజయ్**

ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు.

తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

గోధుమ ధరల పతనం

# పిండి ధరలు మాత్రం పైపైకి



గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయ

# వారానికో కొత్త కంపెనీ.. రోజుకో శంకుస్థాపన: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు."ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు.రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు"అని చంద్రబాబు అన్నారు.

# పాక్ నోరు మూయించి.. ప్రపంచానికి మన తలుపులు తెరచి..

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఊచకోతకు ప్రతీకారంగా ముష్కర మూకలపై ఆ రాత్రి ప్రతిధ్వనించింది ఆయుధాలు మాత్రమే కాదు... ప్రస్ఫుటించింది గతంలో కననీ, వినని నయా రణనీతి. ఉలిక్కిపడింది ఉగ్రమూకలే కాదు... ఉక్కిరిబిక్కిరైంది పొరుగుదేశం దుర్నీతి.మన దౌత్యశక్తి పాక్ నోట మాట పెగలకుండా చేసింది. అంతేనా... ఈ రణం మన ఆయుధశక్తిని ప్రపంచానికి చాటి... వ్యాపారవ్యాప్తికీ కారణమైంది.... మొత్తంగా 88 గంటల ఈ ఆపరేషన్ భారతావని నొసటన విజయ సిందూరాన్ని దిద్ది నేటికి ఏడాది!'2025, మే 6 అర్ధరాత్రి దాటాక.'.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించిన తేదీ, సమయం ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు ఇది. ఈ రోజునే పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో విరుచుకుపడింది. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్ నిర్వచించుకున్నామని, పరిమితులు, హద్దులు మార్చుకున్నామని శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయింది..!

**గురిచూసి గుండెను కొట్టి...**

2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. వారికి బుద్ధిచెప్పాలని తీర్మానించుకున్న భారత్- మే 6వ తేదీ అర్ధరాత్రి దాటాక అదను చూసి దాయాదిపై నిప్పులు కురిపించింది. ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యిబాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించింది. యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదసర్ అహ్మద్ సహా దాదాపు 100 మంది తీవ్రవాదులు హతమయ్యారు. భారత్ ప్రయోగించిన ఆయుధాలు పాకిస్థాన్, పీఓకే లోపలికి చొచ్చుకెళ్లి.. దాదాపు 9 తీవ్రవాద తయారీ కేంద్రాలను, వాటి మౌలిక సదుపాయాలను ధ్వంసంచేశాయి. లాంచ్ ప్యాడ్లను నేలమట్టం చేశాయి. సియాల్‌కోట్ నుంచి బహావల్‌పుర్ దాకా ఎక్కడా గురితప్పకుండా అనుకున్న లక్ష్యాల్ని ఛేదించాయి. నూర్‌ఖాన్ బేస్, సర్గోధా ఎయిర్‌బేస్‌లాంటి పాకిస్థాన్ కీలక సైనిక కేంద్రాలు ధ్వంసమయ్యాయి. సింగిల్ ఆపరేషన్‌లో 11 పాకిస్థానీ ఎయిర్‌బేస్‌లను భారత్ ధ్వంసంచేసింది. కేవలం 23 నిముషాల వ్యవధిలోనే భారత్ తన మిషన్‌ను పూర్తిచేసింది. ఊహించని ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్ ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. మొత్తంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను పునర్‌నిర్వచించుకున్నట్లయ్యింది. చివరకు పాకిస్థాన్ దిగివచ్చి యుద్ధ విరమణకు బతిమాలుకుంది. దీంతో మే 10 సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో 'ఆపరేషన్ సిందూర్' ఆగింది.

**అవకాశాలకు 'ఆకాశ్'మే హద్దు...**

సంక్షోభాలు కొన్నిసార్లు సరికొత్త అవకాశాలను ముందుంచుతాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన డ్రోన్లు, ఏఐ ఆధారిత రక్షణ వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయి. మన గగనతల రక్షణ వ్యవస్థలు పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణుల్ని సమర్థంగా అడ్డుకున్నాయి. మన దేశీయ క్షిపణులు, ఆయుధాల పనితీరు యావత్ ప్రపంచాన్నీ ఆకర్షించింది. ముఖ్యంగా ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పనిచేశాయి. దీంతో ప్రపంచంలోని పలు దేశాలు మన ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. పెద్దఎత్తున ఒప్పందాలు చేసుకుంటున్నాయి. మొత్తంగా ఆపరేషన్ సిందూర్ మన ఆయుధ ఎగుమతి వ్యాపారానికీ పెద్ద ఊపునిచ్చింది.

# తిరుమల ప్రసాదం కల్తీ వ్యవహారం..

మొదటిపేజీ తరువాయి

కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా డీజీపీ, మెంబర్ కన్వీనర్‌గా న్యాయశాఖ కార్యదర్శిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏకసభ్య కమిటీ నివేదికలోని నిర్ణయాలు, సిఫార్సులను అమలు చేయగలిగే అంశాలను త్రిసభ్య కమిటీ పరిశీలించనుంది. న్యాయపరమైన చర్యలను సూచించడంతోపాటు నిర్దిష్ట కాలపరిమితికి ప్రాధాన్యం ఇచ్చి అమలు ప్రణాళికను రూపొందించనుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలును ప్రభావవంతంగా చేయడానికి సరైన పరిశీలనా కార్యాచరణను కమిటీ సూచించనుంది. వారం రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ను తప్పించిన తెదేపా అధిష్ఠానం

మొదటిపేజీ తరువాయి

అక్కడ పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ కసరత్తు ప్రారంభించింది.

పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా సహకరిస్తా: వర్మ

తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా పూర్తిగా సహకరిస్తానని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్న అధిష్టానం నిర్ణయంపై వర్మ స్పందించారు. "రకరకాల సమీకరణలతో మార్పులు జరుగుతుంటాయి. ఫైనల్‌గా పార్టీ బాగుండాలనేదే చూడాలి. మంత్రి నారా లోకేశ్‌తో మాట్లాడిన తర్వాతే పిఠాపురం తెదేపాలో నూతన కమిటీ ఏర్పాటు నిర్ణయం జరిగింది. పార్టీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చూస్తారు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి నేను పూర్తిగా సహకరిస్తా" అని వర్మ తెలిపారు.

# బైకును ఢీ కొట్టిన గుర్తుతెలియని వాహనం

## - ఒక వ్యక్తి మృతి ఒకరికి గాయాలు



వేముల కదిలించే వార్తమే 07: బైకును గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటన గురువారం వేముల మండల పరిధిలోని కొత్తచెరువు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేంపల్లి మండల పరిధిలోని యర మారపల్లె గ్రామానికి చెందిన జైపాల్ (65),చిన్న గంగన్న యరమారపల్లి నుంచి పులివెందులలోని పెండ్లికి బైక్ పై వెళుతున్నారు. అదే సమయంలో వేముల కొత్తచెరువు వద్దకు చేరుకోగానే వెనుక వైపు నుంచి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో జైపాల్ చిన్న గంగన్నకు తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే పులివెందుల ఆసుపత్రికి తరలించారు పులివెందు ఆసుపత్రిలో జైపాల్ మరణించడం జరిగింది ప్రస్తుతం చిన్న గంగన్న పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం చిన్న గంగాన పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. వాహనం తో సహా డ్రైవర్ పరారీ అయినట్టు స్థానికులు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

## - ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు

## - ఆలయ అభివృద్ధికి సహకరించండి



పులివెందుల కదిలించే వార్త మే 7

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వ హించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యం లో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు దుకాణాల తనిఖీ... సహాయ వ్యవసాయ సంచాలకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్ అధికారి శ్రీనాథ్ రెడ్డి.



కదిలించే వార్త ధర్మవరం మే 7 ధర్మవర పట్టణములోని పలు విత్తనాల దుకాణాలను గుంటూరు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు కళ్యాణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో విక్రయిస్తున్న విత్తనాలు గూర్చి వారు ఆరా తీశారు. అనంతరం తనిఖీలో భాగంగా వారు మాట్లాడుతూహెచ్ టి పత్తి విత్తనాలు విక్రయించరాదని తెలిపారు. విత్తనాలు అమ్మిన రైతు సోదరులకు తప్పనిసరిగా రసీదులు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. అలాగే సరైన సోర్స్ సర్టిఫికెట్ కలిగిన సంస్థలకు చెందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని తెలిపారు. నిబంధనకు అతిక్రమించిన ఎడల చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పాల్గొన్నారు.

# అవిలాల గంగమ్మకు వైభవంగా సారే సమర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 మే తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ ప్రజల ఆరాధ్య దైవం, శక్తి స్వరూపిణి శ్రీ అవిలాల గంగమ్మ జాతర మహోత్సవాలు అంబరాన్నంటాయి. జాతరలో భాగంగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి బుధవారం అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలతో కూడిన సారే ను సమర్పించారు అవిలాల గ్రామానికి చేరుకున్న తుడా చైర్మన్ గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు మంగళ హారతి తో ఘన స్వాగతం పలికారు.మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ డాలర్స్ దివాకర్ రెడ్డి సారే ను ఊరేగింపు గా తీసుకొని ఆలయానికి చేరుకున్నారు.గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి కృపాకటాక్షాల తో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో అవిలాల కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు






పులివెందుల కదిలించే వార్త మే 7

కృషి విజ్ఞాన కేంద్రం కడప ఊటుకూరు వారు పులివెందులలో చెన్నారెడ్డి కాలనీలో వ్యవసాయ మరియు ఉద్యాన రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం మరియు డిబిటి బయోటెక్ కిసాన్ హబ్ ద్వారా జీవన ఎరువులు మరియు జీవ శిలీంద్రనాశనుల పంపిణీ చేయడం జరిగినది .డా. వి. శిల్పకళ కార్యక్రమ సమన్వయ కర్త మాట్లాడుతూ విచక్షణాయుతంగా రసాయనక ఎరువులను వాడడం వల్ల భూసమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గిపోతుంది అని, కేవలం రసాయన ఎరువుల ద్వారా పంటను పండిస్తున్న రైతులు నేల మరియు పంట ఉత్పాదకపై హానికరమైన ప్రభావాన్ని చూపుతూ పోషకాల సమతుల్యత లోపించడం జరుగుతున్నది. ప్రస్తుత సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంలో వాడే వివిధ సేంద్రియ ఎరువులలో జీవన ఎరువులు వాడకం ద్వారా తక్కువ ఖర్చుతో భూమి సారవంతం అయ్యేలా చేయొచ్చని తెలియజేశారు. డా. కే. సాయి మహేశ్వరీ, శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం వారు జీవన ఎరువులు ఆవశ్యకత ప్రాధాన్యత రోజుకు పెరుగుతూ ఉన్నది, జీవన ఎరువులు అనేవి పొడి లేదా ద్రవరూపంలో ముఖ్యమైన సూక్ష్మజీవులతో ఉండి, వీటిని విత్తనశుద్ధి ద్వారా లేదా సేంద్రియ ఎరువులతో కలుపుకొని లేదా మొక్కలపై పిచికారి ద్వారా లేదా డ్రిప్ ద్వారా కుడా వాడవచ్చు అని, అలాగే వివిధ పంటలలో వాడవలసిన జీవన ఎరువుల గురించి వాటి మోతాదు గురించి, వాడవలసిన విధానం గురించి మరియు జీవన ఎరువుల ఉపయోగం వల్ల ప్రయోజనాలు, వాడే విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. డా.ఎస్. మానస శాస్త్రవేత్త( ఉద్యాన విభాగం) చీనీ, నిమ్మ, అరటి పంటల్లో సమగ్ర పద్ధతిలో పోషక మరియు వేసవి నీటి యాజమాన్యం గురించి వివరించారు. చీనీ, నిమ్మల్లో ఎక్కువగా గమనించే పిందె రాలే సమస్యను నివారించే యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులతో సంభాషిస్తూ, వారు ముఖ్యం గా ఎదుర్కొనే బంక కారు తెగులు, వేరు కుళ్ళు మరియు ఎండు తెగులు నియంత్రణకై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అరటిలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల తో పాటు గెలల యాజమాన్యం తెలియజేశారు. డా. మహేష్ బాబు శాస్త్రవేత్త ( విస్తరణ విభాగం)వారు ప్రస్తుత పరిస్థితుల కారణంగా సమతుల్య ఎరువుల వినియోగం రైతులు దృష్టి సారించాలని అందులో ముఖ్యమైనది భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని తెలియజేశారు అలాగే మట్టి నమూనా సేకరణ పద్ధతుల గురించి నమూనా విశ్లేషణ పత్రంలో పొందుపరిచే అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. పచ్చి రొట్టె ఎరువులు పచ్చి ఆకులు, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారు చేస్తున్న పీఎండీఎస్ కిట్ల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గిరీష్, యువ నిపుణులు, పాలెం చంద్ర మరియు 30 మందికి పైగా రైతులు పాల్గొన్నారు

# వికలాంగుల కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు.

## - భరతమాత ముద్దుబిడ్డ అల్లూరి నిష్కళశీక దేశభక్తుడు

## - స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్.



పులివెందుల కదిలించే వార్త మే 7 విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్, దివ్యాంగులతో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాంగులకు వ్యవసాయ అనుబంధమైన చేతివృత్తుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి కల్పిస్తామని, దివ్యాంగుల పిల్లలలో చదువుకుంటున్న వారికి ఉపకారవేతన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేపడతానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, జై భారత్ సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బ్రాహ్మణపల్లి శ్రీనివాసులు, వికలాంగుల నెట్ వర్క్ కార్యవర్గసభ్యులు శివాజీ రాజారెడ్డి, వేణుగోపాల్, టైలరింగ్ సెంటర్ శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో దొంగలించిన ఏటీఎం రాప్తాడు మండలం హంపాపురం జాతీయ రహదారి ఎదురుగా పడవేసిన దుండగులు.





కదిలించే వార్త ధర్మవరం మే 7

ధర్మవరం పట్టణంలోని ఐడి ఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ లో మే నెల ఆరవ తేదీ తెల్లవారుజామున నలుగురు దుండగులు పథకం ప్రకారం ఏటీఎం మిషన్ చాకచక్యంగా, దొంగలించి వెళ్లిపోయారు ఎస్పీ, డి.ఎస్.పి ఆదేశాల మేరకు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ఈ ఘటనను సీరియస్గా తీసుకొని ఆరు టీములను ఏర్పాటు చేసి బుధవారం తెల్లవారుజామున నుంచి రాత్రింబగళ్లు దుండగులు కోసం పరుగులు తీశారు. దీంతో గురువారం అర్ధరాత్రి సమయాన రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం నేషనల్ హైవే సమీపంలో, ఆక్వా ఫాల్స్ ఎదురుగా ఉన్న వ్యవసాయ పొలంలో పడి వేసి వెళ్ళిపోయారు. నైట్ గస్తీ చేస్తున్న పోలీసులకు అనుమానం వచ్చి చూడగా, ఆ మిషన్ ధర్మవరం ఏటీఎం మిషన్ అని గుర్తించారు. తదుపరి ఏటీఎం మిషన్ను వారి క్షుణ్ణంగా పరిశీలించారు. తదుపరి సిఐ నాగేంద్ర ప్రసాద్ కు పోలీసులు సమాచారం అందించారు. అనంతరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ దొంగతనం కేసును తాము సీరియస్గా తీసుకున్నామని, ప్రత్యేక పోలీస్ బృందాలతో, క్లూస్ టీమ్స్, ఓరోనిక్స్ టీమ్స్ తో కలిసి సంఘటన స్థలంలో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో నిందితులను పట్టుకొని కేసును చేదిస్తామని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కానీ ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది ముఠా ఏదో ఒకసారి ఇలాంటి ఘటనలకు చేసుకుంటున్నా సమాచారాలు వివిధ పత్రికలో వస్తున్నాయని, అటువంటి ఘటన ధర్మవరంలో జరిగిందా అన్న అభిప్రాయము కూడా తాము వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా ఏటీఎం చోరీ కేసు పోలీసులకు సవాలుగా మారిన, అనుభవం ప్రకారం త్వరగా పట్టుకుంటాము అన్న నమ్మకాన్ని వారు తెలపడం శుభసూచకమేనని పలువురు తెలుపుతున్నారు.

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రీజనల్ జాయింట్ కమిషనర్.



వేంపల్లె కదిలించే వార్త మే 07

గురువారం తిరుపతి దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ వేంపల్లెలోని ఎద్దులకొండ పైన వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఇఓ శుభాష్ ,చైర్మన్ పీవీ.రమణ తెలిపారు.ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ చరిత్ర గురించి ముఖ్య అర్చకులు హరిప్రవీణ్ ని అడిగి తెలుసుకున్నారు. ఎద్దుల కొండ వద్ద ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చేసి చెట్లను పెంచాలని, శ్రీ స్వామివారి అలంకరణకు తులసి చెట్లు పెంచాలని, అదేవిధంగా గ్రామం లోగల స్వామి వారి ఉత్సవమూర్తులను వెంటనే ఎద్దులకొండపైన స్వామి వారి మూలవర్ల సన్నిధిలో ఉంచి పూజలు జెరిగేలా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అలాగే ఎద్దులకొండపైన రాజగోపుర ప్రకార నిర్మాణానికి తగిన ప్రతిపాదనలను పంపించాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా దేవాదాయ శాఖ సహాయక కమీషనర్ శంకర బాలాజీ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకోవాలి.

## - ఫైర్ ఆఫీసర్ బి.శివరాం రెడ్డి



వేంపల్లె కదిలించే వార్త మే 07

అగ్ని ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణపాయం నుండి బయట పడవచ్చు అని అగ్నిమాపక అధికారి బి.శివరాం రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజీవ్ నగర్ లో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాల జరిగితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రమాదం పట్ల అవగాహన, ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై వివరించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సురేంద్రరెడ్డి, మహమ్మద్ రఫీ,నాగేశ్వర్ రెడ్డి,నవీన్ కుమార్, రెడ్డి, ఆసిఫ్, చిన్ను పాల్గొన్నారు.

# అమరావతిలో కలెక్టర్ల సమావేశం ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్





తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 7 మే

తిరుపతి జిల్లారాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రెండు రోజులపాటు విజయవాడలో నిర్వహిస్తున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్.గురువారం సచివాలయం ఐదో బ్లాకులోని కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న మొదటిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సుకు హాజరైన రాష్ట్ర మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కించుకున్నందుకు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపిన కలెక్టర్ల కాన్ఫరెన్స్... స్టాండింగ్ ఓవేషన్ తెలిపిన మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు.ఈ సదస్సులో జీఎస్డీపీ గ్రోత్, జిల్లాల వారీ జీఎస్డీపీ అంచనాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, విద్య-వైద్యం, పెట్టుబడుల గ్రౌండింగ్, జలధార వంటి అంశాలపై సమీక్షించనున్న ముఖ్యమంత్రి.వివిధ జిల్లాల్లో అవలంభిస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రజెంట్ చేయనున్న వివిధ జిల్లాల కలెక్టర్లు.7వ కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు

# కుబీర్ గ్రామంలో మురికి కాలువల పరిశుభ్రం

**- ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రాష్ట్ర ప్రతినిధి డా. సాప పండరి**



కడప/నిర్మల్ 7 కదిలించే వార్త సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం నిర్మల్ జిల్లా కుబీర్ గ్రామంలో మురికి కాలువలు చెత్తాచెదారంతో పేరుకపోవడంతో, ప్లాస్టిక్ బాటిల్లతో నిండుకు పోగా గ్రామంలో అపరిశుభ్రత, దోమల బెడద కారణంగా , ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, ఒక ప్రక్కన గ్రామంలో నీరు లేక అలమటిస్తుంటే, మరో ప్రక్కన మిషన్ భగీరథ నీరు మురికి కాలువలోకి వృధాగా పోతుందని ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి గత నెలలో గ్రామపంచాయతీ సెక్రటరీ కి, ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు. స్పందించిన అధికారులు కొద్దిరోజులు సమయం కావాలని కోరి, కుబీర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉండటం వల్ల, నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నవీపేట్ మండలాల నుండి పారిశుధ్య కార్మికులను సుమారు 20 మందిని తీసుకువచ్చి గత వారం రోజుల నుంచి మురికి కాలువలు శుభ్రపరచడమే కాకుండా, మిషన్ భగీరథ నీరు వృధాగా పోకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా డా. సాప పండరి మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారు మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రజా ఆరోగ్యం - పరిశుభ్రత పైన ఎన్నో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారని, ఆదిశగా తాము కూడా ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది అన్నారు. మురికి కాలువలు మేజర్ గ్రామపంచాయతీ మొత్తం తీయడానికి సుమారు నెలరోజులకు సంబంధించి కాంట్రాక్టు పద్ధతి పైన పారిశుధ్య కార్మికులకు తీసుకువచ్చినట్టు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధి డాక్టర్ సాప పండరి, పంచాయతీ సెక్రెటరీ జాదవ్ మాధవ్, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి మండల ప్రతినిధి శివాయ ముత్యం, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో తమిళనాడు గవర్నర్ నిష్పాక్షికంగా వ్యవహరించాలి.

**- డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి**





కడప, మే 7 కదిలించే వార్త

తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్లేకర్ భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం వ్యవహరించాలని, ఢిల్లీ పెద్దల ఆదేశాల మేరకు కాకుండా రాజ్యాంగబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో టి.వి.కె. పార్టీ 108 స్థానాలు, డిఎంకె- 59, అన్నా డీఎంకే 47, కాంగ్రెస్- 5, పి.ఎం.కె.- 4, ఐ.యు.ఎం.ఎల్- 2, సి.పి.ఐ -2, సి.పి.ఎం.- 2, వి.సి.కె- 2, బీ.జే.పీ.- 1, డి.ఎం.డి.కె.- 1, ఎ.ఎం.ఎం.కె./ఎం.ఎస్.కె.జెడ్. -1 స్థానాలు సాధించిన నేపథ్యంలో, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాలను పాటించాల్సిన బాధ్యత గవర్నర్పై ఉందని ఆమె తెలిపారు.అత్యధిక స్థానాలు సాధించిన పార్టీ లేదా కూటమికి ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి అవకాశం ఇవ్వడం భారత ప్రజాస్వామ్య సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని రాజ్యాంగ విలువలను కాపాడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల తీర్పును గౌరవించడం ప్రజాస్వామ్యానికి మూల సూత్రమని ఆమె అన్నారు.సర్కారియా కమిషన్ కూడా గవర్నర్ పదవి రాజకీయాలకు అతీతంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా కాకుండా రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహరించాలని స్పష్టం చేసిందని విజయజ్యోతి పేర్కొన్నారు. ప్రజల అభీష్టం మేరకు స్పష్టమైన మెజారిటీ సాధించిన పక్షాలకు అవకాశం ఇవ్వకుండా ఆలస్యం చేయడం లేదా రాజకీయ ఒత్తిడులకు లోనవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.తమిళనాడులో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, రాజ్యాంగబద్ధమైన విధానంలో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె గవర్నర్ను కోరారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**- సి.ఐ నరసింహులు.**





వేంపల్లె కదిలించే వార్త మే 07

ప్రశాంతంగా ఉన్న గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లె సి.ఐ నరసింహులు హెచ్చరించారు. గురువారం వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. సీఐ నరసింహులు మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ, పి.డి యాక్ట్ ప్రయోగిస్తామని సి.ఐ వార్నింగ్ ఇచ్చారు. మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గంజాయి, మత్తు పదార్థాల జోలికి వెళితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామస్తులను అప్రమత్తం చేశారు.సమస్యలేమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వేంపల్లె సి.ఐ నరసింహులు సూచించారు. గొడవల జోలికి వెళ్లవద్దని , గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్సై తాహిర్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా గృహ గణన సర్వే

**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు**





పులివెందులకదిలించే వార్త మే 07:

జనగణన 2027 ప్రక్రియలో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలో జరుగుతున్న గృహ జాబితా మరియు గృహ గణన సర్వేను ఆర్డిఓ చిన్నయ్య, సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ సి ముని కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.పట్టణంలోని 19,28 మరియు 70వ హౌస్ లిస్టింగ్ బ్లాకుల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియను పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి సెన్సస్ చార్జ్ ఆఫీసర్ మరియు మున్సిపల్ కమిషనర్ సంయుక్తంగా పరిశీలించారు. అధికారులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో, ఎటువంటి పొరపాట్లు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పని చేస్తూ ప్రతి ఇంటినీ తప్పకుండా సందర్శించి వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు సర్వే ప్రాముఖ్యతను గుర్తించి,సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్యూమరేటర్లు బయమత్ బాబు,సల్మా బేగం, రాజగోపాల్,రోహిణి,మల్లేశ్వర్ రెడ్డి,అయేషా తదితరులు పాల్గొన్నారు.

## తులసి రెడ్డిని గండి కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన ప్రధానార్చకులు.



వేంపల్లె కదిలించే వార్త మే 07 పులివెందుల నియోజకవర్గం, చక్రాయపేట మండలం గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం కుంభాభిషేకమహోత్సవం మే 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతుంది.ఈ మహోత్సవానికి రావలసిందిగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ఆహ్వానించారు. తప్పక వస్తానని తులసి రెడ్డి అన్నారు.

## గండి క్షేత్రం మహా కుంభాభిషేక మహోత్సవాలు.




వేంపల్లె కదిలించే వార్త మే 07

రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రంలో ఈనెల 8 నుండి 13 వరకు కుంబాభిషేకం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిషనర్ పట్టణ గురు ప్రసాద్ మరియు చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలియజేశారు. త్రైతాయుగం చరిత్ర కలిగిన గండి దేవస్థానంలో మే 8న పురాతనలతో ప్రారంభం అన్న మహాకుంభాభిషేకం,9న విశేషంగా రామ సహస్ర లక్షణ కార్యక్రమం, 10న భక్తిశ్రద్ధలతో సీతాసాస్త్ర లక్ష కుంకుమార్చన, 11న స్వామి వారికి ఆంజనేయ సహస్ర నామ నాగవల్లి దళార్చన, 12న జయంతి సందర్భంగా మూలమూర్తికి శాస్త్ర కలశాభిషేకం, 13న మహా పూర్ణహుతి, అనంతరం భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్రేతా యుగం చరిత్ర గలిగిన గండిక్షేత్రం ఉత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్.



కడప మే 7 కదిలించే వార్త

మన దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని కాగితాల పెంటలో గల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ దామోదరం సంజీవయ్య పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. గురువారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మొదటి దళిత ముఖ్యమంత్రి అయినటువంటి దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఏ వర్గం వారినైనా ముఖ్యమంత్రి చేయగలదని నిరూపించిన ఈ సందర్భాన్ని బట్టి బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని నొక్కి వక్కాణించారు. అంతేకాక దామోదరం సంజీవయ్య ఆయన సమాజ సేవలు, సామాజిక న్యాయం (సోషల్ జస్టిస్ ) కోసం చేసిన కృషికి ఈ రోజున ఆయనను స్మరించుకుంటారు,38 ఏళ్ల పిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయ్యారు.ఆయన హయాంలోనే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రారంభమైంది,ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చి, అత్యున్నత స్థాయికి ఎదిగి, రాజకీయాలలో నిజాయితీకి ప్రతీకగా నిలిచారు. ఆయన అందరికీ స్ఫూర్తి అని వివరించారు. ఈ కార్యక్రమానికి కడప నగర అధ్యక్షునితో పాటు నగర డివిజన్ ఇంచార్జ్ లైనా అంజన్ కుమార్, ఫజరుల్లా, సుధాకర్ సాదిక్, సాదిక్, కరీం భాయ్, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ పరిధిలో చెత్త డంపింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

**- సిపిఐ కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి**



కడప మే 7 కదిలించే వార్త

కడప నగరంలోని 11వ డివిజన్ పరిధిలో, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న చెన్నై షాపింగ్ మాల్ పక్క వీధిలో, ఇండియన్ గ్యాస్ ఆఫీస్, జేబి హాస్పిటల్, లేడీస్ హాస్టల్స్ ఉన్న ప్రధాన రహదారి పై ప్రతిరోజూ భారీగా చెత్తాచెదారం డంప్ చేయబడుతోంది. అంబేద్కర్ సర్కిల్ నుండి మృత్యుంజయ కుంటకు వెళ్లే ఈ ప్రధాన రహదారిపైఎప్పటికప్పుడు చెత్త పేరుకు పోవడం,దుర్వాసన వ్యాపించడం దోమలు, ఈగలు పెరగడం రోగాల వ్యాప్తికి అవకాశం ఉండడం,వచ్చే పోయే ప్రజలు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడంజరుగుతోందనీ సిపిఐ నగర నగర కార్యవర్గ సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.హాస్పిటల్స్,లేడీస్ హాస్టల్స్ప్రధాన రాకపోకల మార్గంఉన్న ప్రదేశంలో ఈ విధంగా చెత్త డంపింగ్ జరగడం అత్యంత బాధాకరమన్నారు.స్థానిక ప్రజలు పలుమార్లు సమస్యను తెలియజేసినప్పటికీ, కేవలం తాత్కాలిక శుభ్రత చర్యలతో సరిపెడుతున్నారు. మరుసటి రోజే మళ్లీ అక్కడ చెత్త పేరుకుపోతున్నది.కావున వెంటనేఆ ప్రాంతంలో ప్రతిరోజూ చెత్త నిల్వ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి,శాశ్వత శుభ్రత నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి,చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి,అవసరమైతే సీసీటీవి కెమెరాలు ఏర్పాటు చేయాలి,చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలి,ఆ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచాలి, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము.

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖ.

- మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహణ.
- మహిళల రక్షణతో పాటు సైబర్ నేరాల నివారణపై కీలక సూచనలు.
- అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి.





**తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 7 మే**

తిరుపతి జిల్లా నగిరి నియోజవర్గంలో పోలీసులు ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా పిచ్చాటూరు మండలంలో మహిళా భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పుత్తూరు డీఎస్పీ అధ్యక్షత వహించి మహిళల భద్రతకు సంబంధించిన పలు ముఖ్యాంశాలపై వివరించారు.సమాజంలో మహిళలు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, తమపై ఎటువంటి వేధింపులు, అనుమానాస్పద సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని డీఎస్పీ గారు సూచించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.అదేవిధంగా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా పరిచయాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచు కోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని మహిళా భద్రతకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## గోవింద నామస్మరణల మధ్య ప్రారంభమైన శ్రీనివాసమంగాపురం వసంతోత్సవాలు

- మే 08న కనులపండువగా స్వర్ణ రథోత్సవం

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 7 మే**

చంద్రగిరి నియోజకవర్గంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిసాక్షాత్తు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రతిరూపంగా భక్తుల అర్చనలు అందుకుంటున్న శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం వార్షిక వసంతోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గోవింద నామస్మరణలతో, మంగళవాయిద్యాల నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందివసంత ఋతువులో ప్రకృతి ప్రసాదించిన పుష్పాలు, ఫలములను స్వామివారికి సమర్పించి కలియుగ వైకుంఠ వాసుడు శ్రీనివాసుని అనుగ్రహం పొందడమే ఈ వసంతోత్సవాల అంతరార్థమని అర్చకులు తెలిపారు. భక్తుల హృదయాలలో భక్తి, ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే ఈ ఉత్సవాలు ప్రత్యేకమైనవిగా నిలుస్తాయని పేర్కొన్నారు.వైఖానస మాసంలోని శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ మూడు రోజుల ఉత్సవాలకు తొలి రోజున విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 8.30 గంటలకు మలయప్పస్వామివారు ఉభయ నాంచారులతో ఆలయం నుండి వసంత మండపానికి వేంచేపు చేయగా, గోవింద నామాలతో ఆలయ వీధులు మారుమోగాయి.మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.00 గంటల వరకు వైఖానస ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో నిర్వహించిన అభిషేక సేవ భక్తులను పరవశింపజేసింది. అనంతరం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఊంజల్ సేవను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధుల ఉత్సవంలో స్వామివారు భక్తులకు దివ్య దర్శనం ఇచ్చి అనుగ్రహించనున్నారు.వసంతోత్సవాలను పురస్కరించుకొని మూడు రోజుల పాటు నిర్వహించే ఆర్జిత సేవలైన నిత్య కల్యాణోత్సవం, అలాగే మే 07న తిరుప్పావడ సేవలను టిటిడి రద్దు చేసింది. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.మే 08న స్వర్ణ



రథోత్సవంవసంతోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహించే స్వర్ణ రథోత్సవం మే 08వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.00 గంటలకు జరగనుంది. బంగారు తేజస్సుతో అలంకరించిన స్వర్ణ రథంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దివ్య మంగళ దర్శనం ఇవ్వనున్నారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారుఈ కార్యక్రమంలో టిటిడి ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, సూపరింటెండెంట్ శ్రీ రమేశ్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, పలువురు అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలకు, బాలికలకు రక్షణ కవచం శక్తి యాప్.

- వేంపల్లె మండలం ముత్తుకూరు గ్రామం లో అవగాహన కార్యక్రమం.
- వేంపల్లె సి.ఐ నరసింహులు.

**వేంపల్లె కదిలించే వార్త మే 07**

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సి.ఐ నరసింహులు తెలియజేశారు.జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పాఠశాలలు మరియు కళాశాలల్లో, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లలో, మహిళలు ఉద్యోగాలు చేసే కంపెనీలలో, గ్రామాలలో, కాలనీలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు.శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని వేంపల్లె సి.ఐ నరసింహులు తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామస్తులకు వేంపల్లె సి.ఐ నరసింహులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

### శక్తియాప్ ఎలా ఉపయోగించాలి

ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన



కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను వేంపల్లె సి.ఐ నరసింహులు గుర్తు చేశారు.డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098, (పిల్లల రక్షణ) గృహ హింస181,మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930,సైబర్ మిత్ర ప్రతి మహిళ తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు అని తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చాటిన సుహాన ను అభినందించిన ఎంపీ వై.యస్.అవినాష్ రెడ్డి

- ప్రతిభ కు పేదరికం అడ్డుకాదని నిరూపించిన సుహాన.
- భవిష్యత్తు విద్యావంతులదే..



**పులివెందుల కదిలించే వార్త మే 7** పులివెందుల పార్లమెంటు సభ్యులు వై.యస్.అవినాష్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో పులివెందుల మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజ్ ఇస్లాంపురం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 524/600 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా ప్రథమ స్థానాన్ని సాధించిన సందర్భంగా .. విద్యార్థి ప్రతిభ ను గుర్తించి .. వారి కుటుంబ కటిక పేదరికం తో ,తండ్రి చిన్న టైలర్ వృత్తి తో కుటుంబాన్ని భారం గా నెట్టుకొస్తున్న పరిస్థితులలో కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకొని రావడం జరిగిందని... వారినికడప పార్లమెంటు సభ్యులు వై.యస్.అవినాష్ రెడ్డి విద్యార్థి ని, వారి తల్లిదండ్రులను అభినందించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ " చదువు కు పేదరికం అడ్డు కాకూడదని ,ఎట్టి పరిస్థితులలో కూడా చదువు ను కొనసాగించాలని , భవిష్యత్తులో ఉన్నత చదువు లకు నా వంతు సహాయసహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారన్నారు.

# తాతయ్య గంగమ్మ తల్లి కి సారె సమర్పించిన రాష్ట్ర శాప్ ఛైర్మన్ రవి నాయుడు

**తిరుపతి కదిలించే వార్త మే 7**

తిరుపతి పట్టణంలో జరుగుతున్న తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, ఈరోజు శాప్ ఛైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనిమిని రవి నాయుడు దంపతులకు దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రవి నాయుడు దంపతులు అమ్మవారికి సారె సమర్పించారు.ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ, గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ తిరుపతి ప్రజలపై ఉండాలని, వారికి అష్టైశ్వర్యాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. అలాగే గంగమ్మ గుడి దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.




